


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్‌హెచ్ గోపాలకృష్ణ

## ఎన్నికల విధి నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఎన్‌హెచ్ గోపాలకృష్ణ

హనుమకొండ, నవంబర్ 18 : ఎన్నికల విధి నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్‌ఎన్ గోపాలకృష్ణ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల విధులకు సంబంధించిన వివిధ అంశాలపై మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటిస్తూ మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ప్రతి మైక్రో అబ్జర్వర్ ఈనెల 29న రిపోర్ట్ చేయాలన్నారు. ఎన్నికలు జరిగే రోజు ఉదయం 5.30 గంటలకు ప్రతి పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. యాభై శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరుగుతుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు ప్రతి అంశం గమనించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, వరంగల్ పశ్చిమ, పరకాల, హుస్నాబాద్, హుజూరాబాద్, భూపాలపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట నియోజకవర్గాల మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.




వృద్ధులకు ఆరోగ్య పరీక్షలను చేస్తున్న వైద్యులు

## ల్యాదెళ్లలో ఉచిత వైద్య శిబిరం

దామెర, నవంబర్ 18 : మండలంలోని ల్యాదెళ్లలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆరోగ్య పరీక్షలను చేసి మందులను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల ద్వారా సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు జీ కిషన్‌రావు, టీ మదన్ మోహన్‌రావు, సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, రమేశ్, శ్రీకాంత్, పోశాలు, బత్తుల శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.



లోహితలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం భవాని

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సంగెం, నవంబర్ 18 : మండలంలోని గవిచర్ల, లోహిత గ్రామాల్లో శనివారం దాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ఐకేపీ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తేమ 17 శాతం, తాలు మట్టి లేకుండా నాణ్యత గల ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, సాధారణ ధాన్యం రకానికి రూ.2,183 ధర ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు సాగర్, అఖిల్, ఏపీఎం డీ కిషన్, సీసీలు రాజయ్య, స్వరూప, ఉమాదేవి, పావని, సునీత, శారద, అంబిక, రజియా, స్రవంతి పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలి

- పరకాల ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి
- గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు, నవంబర్ 18 : బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడో సారి గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. శనివారం మండల కేంద్రంలో గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు మంగళహారుతులతో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ పట్టం కట్టాలన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొల్లోబోయిన రాధా రవియాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబాటి రాజస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, ఉపసర్పంచ్ వంగాల స్వాతీ భగవాన్‌రెడ్డి, సీనియర్ నాయకులు భాషబోయిన సాగర్, భాషబోయిన సదానందం, ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, మార్కెట్ డైరెక్టర్ భాషబోయిన పైడి, పీఏసీఎస్ డైరెక్టర్లు నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ నత్తి తేజాకుమారి, బీఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల భిక్షపతి, పెరుమాండ్ల అనిల్‌కుమార్, వార్డు సభ్యులు రేవూరి ప్రవీణ్‌రెడ్డి, బైగాని రాజేందర్, పసునూటి దేవేందర్, గుండెబోయిన అశోక్, నరేందర్, భాషబోయిన అయిలయ్య, బయ్య భిక్షపతి, వీర్ల శ్యామ్, కొమ్ము పూర్ణచందర్, భాషబోయిన రవి పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని ఊరుగొండలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కునాటి సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, గోగుల వీరారెడ్డి, ఉపసర్పంచ్ జన్ను సాగర్, మాజీ సర్పంచ్‌లు మల్లాడి రాజిరెడ్డి, జక్కుల రాణీ రవీందర్, వార్డు సభ్యులు జన్ను కమలాకర్, పార్టీ జిల్లా నాయకుడు సిలివేరు నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జన్ను సాంబయ్య, మాజీ ఎంపీటీసీ గండు సుదర్శన్, జన్ను అరుణ్ పాల్గొన్నారు. ల్యాదెళ్లలో సర్పంచ్ కుక్క శ్రావణ్య అనిల్, అధ్యక్షుడు హింగె శ్రీనివాస్, ఉపసర్పంచ్ మాదాసు కీర్తివెంకన్న, వార్డు సభ్యులు కవిత, దేవేందర్, పేరెవాల రాజనందం, తాళ్లపెల్లి రఘు ప్రచారం చేశారు. కోగిల్వాయిలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మేకల సంపత్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, ఎంపీటీసీ సంగనబోయిన మౌనికాకిరణ్ ఎన్నికల ప్రచారం చేశారు. పులుకుర్తిలో గ్రామ అధ్యక్షుడు ఎడ్లగోపాల్, కార్యదర్శి కొత్త భాస్కర్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు, మాజీ ఎంపీటీసీ జానపట్ల సుమలత ప్రచారం చేశారు.

**గీసుగొండ మండలంలో..**

గీసుగొండ : గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్లతో పాటు మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్ మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, నాయకులు రాజు, సతీశ్, రఘు, లవ్‌రాజు, నర్సయ్య, వీరాటి రవీందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, లెనిన్, రాజ్‌కుమార్, కేదారి, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆత్మకూరు : ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న చల్లా జ్యోతి



దామెర : ఊరుగొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గీసుగొండ : కొమ్మాలలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి'

పరకాల, నవంబర్ 18 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు ఆముదాలపల్లి అశోక్ సూచించారు. మండలంలోని పోచారంలో శనివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. పోచారం శివారులో హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత ఎమ్మెల్యే ధర్మారెడ్డిదేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య వాగ్దానాలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో ఎంపీటీసీ కోరె రమేశ్, నాయకులు బాపురెడ్డి, జన్న రవీందర్, గంపలపెల్లి మల్లయ్య, ఇస్మాయిల్, అంకేశ్వరపు రమేశ్, ఐలు రమేశ్,సదానందం పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు

## 'ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధాన ఆయుధం'

హనుమకొండ, నవంబర్ 18 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైన ఆయుధమని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హన్మంతు, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్ విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య

## నేడు పరకాలలో చల్లా ధర్మారెడ్డి ఇంటింటా ప్రచారం

పరకాల, నవంబర్ 18 : పట్టణంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పట్టణంలోని 1, 2, 12, 13, 14, 15, 22వ వార్డుల్లో, సాయంత్రం విలీన గ్రామాలైన సీతారాంపురం, రాజిపేట గ్రామాల్లో ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



కంఠాత్మకూర్‌లో మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థికసాయం

నడికూడ, నవంబర్ 18 : మండలంలోని కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన మేకల కొమురమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు శనివారం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రేకుల సతీశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.